క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మీర్‌పేట: చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం 11కేవీ నందిహిల్స్ ఫీడర్ పరిధిలోని కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మీర్‌పేట ఏఈ ఎస్.ప్రభాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నందిహిల్స్, శివగంగహిల్స్, టీచర్స్‌కాలనీ, శివాహిల్స్, నాగార్జునహిల్స్, ప్రశాంతిహిల్స్, డీఎల్ఆర్ఎల్ కాలనీ, చైతన్యహిల్స్‌లలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు. 11కేవీ టీఆర్ఆర్ టౌన్‌షిప్ ఫీడర్ పరిధిలోని హనుమాన్ నగర్, గుడ్‌లైఫ్ స్కూల్, పల్లవినగర్, ఆర్టీసీకాలనీ, టెలిఫోన్ కాలనీ, మారుతీనగర్, రాఘవేంద్రనగర్, గౌతమినగర్, ఆదిత్యనగర్, టీఆర్ఆర్ టౌన్‌షిప్, ఆదర్శనగర్ కాలనీల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు.

రేవంత్‌రెడ్డి టీ-10 టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్‌పూర్‌లో ఏబీఆర్ఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో సోమవారం రేవంత్‌రెడ్డి టీ-10 క్రికెట్ టోర్నమెంట్‌ను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. పోటీకి విచ్చేసిన జట్ల క్రీడాకారులందరికి ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ అహ్మద్, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు మస్న రవికుమార్, అక్బర్, కల్యాణ్‌యాదవ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పవన్, మహమ్మద్ షాకీర్, అశ్వక్‌ఖాన్, రియాజుద్దీన్, మహమ్మద్ మహోద్, ఖయ్యూంఖాన్ తదితరులున్నారు.

ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలి

పెండ్యాల సర్పంచ్ సంధ్య



గీతా పారాయణం చేసిన భక్తులతో సర్పంచ్ సంధ్య

మహేశ్వరం: మండల పరిధిలోని పెండ్యాల గ్రామం వీరాంజనేయ స్వామి ఆలయంలో ఏడాది నుంచి ప్రతీ శని, మంగళవారాల్లో గీతా పారాయణంలో పాల్గొన్న భక్తులను సోమవారం గ్రామ సర్పంచ్ మంత్రి సంధ్య ఘనంగా సన్మానించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంత్రి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ మేళాకు స్పందన



కొనుగోలు దారుల సందడి

వనస్థలిపురం: వనస్థలిపురంలోని హుడా ఓపెన్ ఆడిటోరియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళాకు స్పందన లభిస్తోంది. మేళాలో ఏర్పాటు చేసిన దుస్తులు, తదితర ఉత్పత్తుల కొనుగోలుకు స్థానికులు ఆసక్తి చూపిస్తున్నారు. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్, లినెన్, కలంకారీ, బెంగాల్ కాటన్, బనారస్, లక్నోచికాన్ చీరలు, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజ్‌లు, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు, హైదరాబాద్ ముత్యాలు, గాజులు, బ్యాగులు తదితర ఉత్పత్తులు తగ్గింపు ధరలకు లభిస్తాయని నిర్వాహకులు అక్బర్ అలీ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ఎల్‌బీనగర్: భవన నిర్మాణ కార్మికులు ఆరోగ్య పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త భవన శ్రీనివాస్ అన్నారు. సోమవారం గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో బీఎన్‌రెడ్డినగర్‌లోని గాయత్రినగర్‌లో భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంఘం ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో కిడ్నీ, గుండె, లివర్, షుగర్ వ్యాధులు, బీపీ, సంబంధించిన టెస్ట్‌లు ఉచితంగా ముత్తూట్ ఎం జార్జ్ ఫౌండేషన్ సంస్థ సహకారంతో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భవన శ్రీనివాస్ మోహన్‌రెడ్డి, కార్పెంటర్ శీను ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. శివ నేత, కాజా, దుర్గ ప్రసాద్, శ్యామ్, చలపతి, రాంబాబు, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆషాఢం.. అమ్మవారికి బోనం

- భక్తిశ్రద్ధలతో ఫలహారం బండ్ల ఊరేగింపు
- శివసత్తుల పూనకాలు, పోతరాజులు, యువకుల నృత్యాల నడుమ ఉత్సవాలు





బడంగ్‌పేట్: వినాయకహిల్స్ కాలనీలో బోనమెత్తిన కార్పొరేటర్ దీపిక



బడంగ్‌పేట్: నాదర్‌గుల్‌లో ఫలహారం బండి ఊరేగింపులో శ్రీరాములుయాదవ్



మహేశ్వరం: పోచమ్మ బోనాలకు హాజరైన బడంగ్‌పేట్ మేయర్ పారిజాతరెడ్డి

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో బోనాల ఉత్సవాలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పాట్టేళ్లను కట్టిన ఫలహారం బండి ఊరేగింపు ఆద్యంతం అమ్మవారి నామస్మరణతో కొనసాగింది. డప్పు చప్పుళ్లు, పోతురాజులు, యువకుల నృత్యాలు, శివసత్తుల శిగాలు ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాల ఊరేగింపులో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, కార్పొరేటర్లు, స్థానిక నేతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకహిల్స్‌లో..

అల్మాస్‌గూడలోని వినాయకహిల్స్ కాలనీలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో స్థానిక కార్పొరేట ర్ బోయపల్లి దీపిక పాల్గొన్నారు. కాలనీ మహిళలతో కలిసి ఆమె బోనం ఎత్తుకుని పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. ఈ ఉ త్సవా ల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శేఖర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు శ్రీధర్‌రావు, కొండల్‌రెడ్డి, చందురెడ్డి, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్వకోల్ గ్రామంలో..

మహేశ్వరం: మండల పరిధిలోని కల్వకోల్‌లో సోమవారం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు నిర్వహించారు. గ్రామంలో సాయంత్రం నిర్వహించి న బోనాల ఊరేగింపునకు పీసీసీ ప్రధాన కార్యద ర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిరుగురింత పారిజాతరెడ్డి హాజరయ్యారు. ఈ ఉత్సవాల్లో సర్పంచ్ గాదె థామస్‌రెడ్డి, ఉప సర్పంచ్ చంద్రయ్యయాదవ్, మాజీ సర్పంచ్ పోచయ్య, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, జగన్, కాంగ్రెస్ నాయకులు సుధాక ర్, కిష్టయ్య, బాల్‌రాజ్, కుమార్, రాజు, జంగయ్య, లక్ష్మయ్య, సాయి, శ్రీకాంత్, బాబులు, దశ ర థ, గాంసీరామ్, నారాయణ పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు మంత్రికి ఆహ్వానం



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గౌడ సంఘం ప్రతినిధులు

కందుకూరు: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రి సబితారెడ్డిని గౌడ సంఘం మండల నాయకులు ఆహ్వానించారు. సోమవారం ఆమె నివాసంలో కలిసిన నాయకులు వచ్చే నెల 6న మండల కేంద్రంలో చేపట్టనున్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన విషయాలను మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు అంజయ్యగౌడ్, సదానంద్‌గౌడ్, వెంకటేశ్ గౌడ్, టి.రాజుగౌడ్, దామోదర్‌గౌడ్, సిద్ధేశ్వర్‌గౌడ్, రవీందర్‌గౌడ్, రాకేశ్ గౌడ్, శివశంకర్‌గౌడ్, కృష్ణగౌడ్, బాలరాజ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

సాధనతో ఏ కార్యమైనా సుసాధ్యం



కందుకూరు: అనుగ్రహ భాషణం చేస్తున్న అనిల్‌కుమార్‌జోషి

కందుకూరు: మండల పరిధిలోని పులిమామిడి శ్రీనిఖిల్ చేతనా కేంద్రంలో అమావాస్యను పురస్కరించుకుని సోమవారం బ్రహ్మశ్రీ గురూజీ అనిల్‌కుమార్‌జోషి ఆధ్వర్యంలో అనారోగ్యం తదితర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక హోమం చేశారు. పూర్ణాహుతి అనంతరం భక్తులకు గురూజీ ఆశీర్వాదాలు అందించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన హాజరైన భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. భగవంతుడి సేవతో పాటు మానవ సేవతో కలిగే ప్రయోజనాలను వివరించారు. సాధనతో ఎంతటి కఠినమైన కార్యాన్నయినా సుసాధ్యం చేసుకోవచ్చన్నారు. ప్రస్తుత కాలంలో సమాజంలో ఆటుపోట్లను తట్టుకుని ముందుకు సాగాలంటే భగవంతుడి సాధనకు మించిన మార్గం మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలు, రాష్ట్రాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా అమావాస్య పల్లకి సేవ

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని జిన్నాయిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సోమవారం అమావాస్య పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు నక్షత్ర హారతి దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ఆలయ చైర్మన్ గోనమోని శివశంకర్, పూజారులు అజయ్‌శర్మ, మురళీశర్మ, పాలక మండలి సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలి



నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: పేదలకు చేయూతను అందించడంలో యస్.ఆర్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని ట్రస్ట్ చైర్మన్ లయన్ సంతాపూర్ రామచంద్రరావు అన్నారు. సోమవారం ఎస్ఆర్ఆర్ ట్రస్ట్, వనస్థలి క్రాంతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్కేపురం డివిజన్ చిత్రలేఅవుట్ కాలనీలో పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ లయన్ సాధు శ్యామ్‌ప్రసాద్, అధ్యక్షుడు వాసుదేవరావు, కార్యదర్శి లక్ష్మి, నారాయణ ట్రస్ట్ సలహాదారులు సరస్వతి, సభ్యులు మదన్‌మోహన్, వంశీకృష్ణ, శోభాదేవి తదితరులు పాల్గొన్నారు.

కొడుకుపై హత్యాయత్నం చేసిన తండ్రి రిమాండ్

నాగోలు: ఆస్తి తగాదాల్లో కొడుకుపై హత్యాయత్నం చేసిన తండ్రిని రిమాండ్‌కు తరలించారు. ఎల్‌బీనగర్ పోలీసుల వివరాల ప్రకారం.. మాన్సూరాబాద్ సౌత్ ఎండ్ పార్కు సమీపంలో వీకర్ సెక్షన్ కాలనీలో ఉండే దాసరి భిక్షపతికి ఇద్దరు భార్యలు పద్మ, గంగమ్మ. కొంత కాలంగా భిక్షపతి గంగమ్మ వద్దే ఉంటుండటంతో ఆస్తి తగాదాలు తలెత్తినట్లు సమాచారం. దాసరి గంగాధర్ (38) పద్మ కుమారుడు. భిక్షపతి సొంతూరైన సూర్యాపేటలో కొంతస్థలంతో పాటు నగరంలో పలు చోట్లు ప్లాట్లు ఉన్నాయి. 2019లో పెద్ద సమక్షంలో గంగాధర్ సోదరులతో కలిసి సూర్యపేటలో భిక్షపతికి చెందిన భూమి పంపకాల అనంతరం రిజిస్టర్ చేసుకోగా ఎకరం భూమి మిగిలింది. దీనిపై పద్మ, గంగాధర్ తరచూ భిక్షపతితో గొడవ పడుతున్నారు. సమస్య పరిష్కారం విషయమై ఈ నెల 14న తేదీన మధ్యాహ్నం గంగాధర్ కుల పెద్దలైన కండెల మాగయ్య, గంగయ్యతో కలిసి వీకర్ సెక్షన్ కాలనీలో ఉన్న భిక్షపతి ఇంటికి వెళ్లాడు. తండ్రీ కొడుకుల మధ్య వాగ్వాదం జరిగింది. కోపోద్రిక్తుడైన భిక్షపతి దగ్గరలో ఉన్న ఇనుప రాడ్‌తో గంగాధర్ తలపై కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే అతడిని ఎల్‌బీనగర్ ఆరెంజ్ హాస్పిటల్‌కు తరలించారు. గంగాధర్ భార్య ప్రత్యూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు భిక్షపతిని సోమవారం రిమాండ్‌కు తరలించారు.

ఇద్దరు మద్యం విక్రేతల అరెస్టు

నాగోలు: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బోనాల సందర్భంగా ఎల్‌బీనగర్ పరిధిలో సోమవారం మద్యం షాపులు మూసివేశారు. ఎల్‌బీనగర్ ఎన్టీఆర్‌నగర్, బంజారా కాలనీలో నందగిరి కిష్టమ్మ తన నివాసంలో మద్యం బాటిళ్లను అమ్ముతుంది. సమాచారం అందుకున్న పోలీసులు సోమవారం రాత్రి ఆమె నివాసంపై దాడి చేసి పలు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు.

నాగోలు పరిధిలో..

నాగోలులోని భరత్ పెట్రోల్ బంక్ పక్కన సవేరా వెనుక వైపు అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు సోమవారం రాత్రి దాడి చేశారు. నువ్వులబండకు చెంది బండ శివ అక్రమంగా మద్యం అమ్ముతూ పట్టుబడటంతో అతడిని అరెస్టు చేసి 39 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

అభినందనలు

వనస్థలిపురం: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్‌గా నియమించబడిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సామ మహేశ్వర్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చైతన్య, సూర్య, నర్సింహ, హేమంత్, వంశీ ఉన్నారు.

ఎట్టకేలకు స్పందించిన అధికారులు



ఆర్ఎన్‌రెడ్డి నగర్-మీర్‌పేట ప్రధాన రహదారి మరమ్మతు పనులు

రోడ్డు మరమ్మతు పనులు షురూ

సాక్షి ఎఫెక్ట్..

మీర్‌పేట: 'సాక్షి' కథనానికి మీర్‌పేట కార్పొరేషన్ అధికారులు స్పందించారు. ఈ నెల 15న ఆర్ఎన్ రెడ్డి నగర్-మీర్‌పేటకు వెళ్లే ప్రధాన రహదారికి సంబంధించి సాక్షిలో ''మరమ్మతులెన్నడో'' అనే కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన ఇంజినీరింగ్ అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి వాహనదారులకు, స్థానిక కాలనీవాసులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని డీఈ గోపీనాథ్ తెలిపారు.

నిరుపేదలకు ఇళ్లు నిర్మించడమే లక్ష్యం



ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఉప్పల వెంకటేశ్

- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్
- కోనాపూర్‌లో ఐదు ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

కడ్తాల్: కల్వకుర్తి నియోజకవర్గంలో ఇళ్లులేని నిరుపేదలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇళ్లను నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. సోమవారం ఆమనగల్లు మండలం కోనాపూర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. గ్రామంలో ఇళ్లులేక గుడిసెల్లో నివాసం ఉంటున్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో డబ్బులు లేక అసంపూర్తిగా నిలిచిపోయి ఉన్న 15 మంది గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలో గూడు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు ఇళ్లను నిర్మించడమే లక్ష్యంగా ట్రస్ట్ పనిచేస్తుందని తెలిపారు. గ్రామంలో పూరిగుడిసెల్లో నివాసం ఉంటున్న ఐదు కుటుంబాలకు పూర్తిగా ఇళ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. అదే విధంగా వివిధ దశల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన 15 ఇళ్లను కూడా నిర్మించి ఇస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా గుడిసెల్లో నివాసం ఉంటున్న జంగయ్య, జంగమ్మ, సాలయ్య, చిన్న రాములమ్మ, కమ్మరి నర్సమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు.

విజయవంతమైన వైద్య శిబిరం..

ఆమనగల్లు మండలం కోనాపూర్‌లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కామినేని ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఉప్పల వెంకటేశ్ సోమవారం ప్రారంభించారు. శిబిరంలో 235 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మల్లమ్మ, రఘుపతి, నాయకులు యాదయ్య శ్రీశైలంగౌడ్, యాదయ్య, కిశోర్‌నాయక్, జగన్, విజేశ్, శేఖర్, శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి, డాక్టర్ అఖిల్, వైద్య బృందం పాల్గొన్నారు.

ఎట్టకేలకు నెరవేరిన కల



తలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

- తలకొండపల్లిలో ఇంటర్ కళాశాల కోసం 20 ఏళ్లుగా పోరాటం
- పార్టీలకతీతంగా దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు
- ఇటీవల కళాశాల మంజూరు చేస్తూ జీఓ జారీ చేసిన సర్కార్
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూర్ కావడంతో ఇక్కడి ప్రజల, విద్యార్థుల చిరకాల కల నెరవేరినట్లయ్యింది. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లడుతూ.. తలకొండపల్లి మండల కేంద్రానికి ప్రభుత్వం జూనియర్ కళాశాల మంజూరు చేసిందని.. ఈమేరకు జీఓ కూడా జారీచేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో ప్రతి ఏడాది మండలంలోని సుమారు 1000 మందికి పైగా విద్యార్థులకు మేలు జరుగనుంది.

కళాశాల ఏర్పాటు చేయాలంటూ దీక్షలు..

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో నిరుపేద విద్యార్థులు చదువును పదోతరగతితోనే ఆపేస్తున్నారు. ప్రైవేట్ కళాశాలల్లో ఇంటర్ చదివే స్థోమత లేకపోవడం, ఇతర ప్రాంతాల్లో అద్దెకు ఉండి చదువుకోవడం వంటివి వ్యయప్రయాసలతో కూడుకోవడంతో నిరుపేద విద్యార్థులు పదోతరగతితోనే చదువు మానేస్తున్నారు. ఫలితంగా ప్రతి ఏడాది మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 1000 మందికి పైగా విద్యార్థులు ఇంటర్ విద్యకు దూరమవుతుండేవారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని వివిధ పార్టీల నాయకులు, ప్రజలు, విద్యార్థులు గతంలో అనేక పర్యాయాలు రిలే నిరహార దీక్షలు నిర్వహించారు.

1000 మందికి పైగా విద్యార్థులకు మేలు..

మండల కేంద్రంతో పాటు చంద్రధన, వెల్జాల్, గట్టుఇప్పలపల్లి, ఖానాపూర్, చుక్కాపూర్, రాంపూర్, పడకల్‌లో ప్రభుత్వ పాఠశాలలతో పాటు కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలున్నాయి. ఇవి గాకా పదుల సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలలున్నాయి. ఈ పాఠశాలల్లో సుమారుగా ప్రతి యేటా 1000 మందికి పైగా విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాస్తున్నారు. స్థానికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుకావడంతో వీరందరికీ మేలు జరుగనుంది. ముఖ్యంగా బాలికలు ఇంటర్ చదివేందుకు అవకాశం ఉంటుంది.

అనేక పోరాటాలు చేశాం



మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని 20 ఏళ్లుగా ఏబీవీపీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశాం. సంబంధిత అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశాం. నాటి పోరాటాల ఫలితంగానే మండలానికి జూనియర్ కళాశాల మంజూరైంది. నిరుపేద విద్యార్థులు ముఖ్యంగా పదోతరగతి పూర్తిచేసిన బాలికలకు ఇంటర్ విద్య చదివించేందుకు ప్రోత్సహించినట్లయ్యింది.

– నీలకంఠం పాండు,
బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి, తలకొండపల్లి

నిరుపేద విద్యార్థులకు మేలు



మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అనేక పర్యాయాలు జిల్లా జెడ్పీ సర్వసభ్య సమావేశాల్లో ఎమ్మెల్యే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మండల సర్వసభ్య సమావేశాల్లో తీర్మాణం కూడా చేసి పంపించాం. మంత్రి సబితారెడ్డి, కలెక్టర్‌కు అనేకసార్లు వినతిపత్రాలు కూడా అందజేశాం. జూనియర్ కళాశాల ఏర్పాటుతో దాదాపు 1000 మందికి పైగా విద్యార్థులకు మేలు జరుగనుంది.

– ఉప్పల వెంకటేశ్, జెడ్పీటీసీ, తలకొండపల్లి

ఎమ్మెల్యే సహకారంతోనే..



ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతోనే మండల కేంద్రానికి జూనియర్ కళాశాల మంజూరైంది. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే.. ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. ఆయన కృషి ఫలితంగానే నేడు మండలానికి కళాశాల మంజూరైంది.

– ముజీబుర్ రహ్మాన్,
జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు, తలకొండపల్లి

'అనాథ విద్యార్థి వసతి గృహం ఓ దేవాలయం'

దిల్‌సుఖ్‌నగర్: అనాథ విద్యార్థి గృహం ఓ అద్భుత దేవాలయమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు అన్నారు. ఆయన జన్మదిన వేడుకలను నగర బీజేపీ నాయకులు నాగరాజు, గౌతమ్‌రావుల ఆధ్వర్యంలో ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. అనాథ విద్యార్థి గృహంలో విద్యార్థులకు కల్పించిన వసతి, సౌకర్యాలు నగరంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు కల్పించి వారికి మంచి భవిష్యత్తుకు కృషి చేస్తున్న గృహ కమిటీ అధ్యక్షుడు రాజేష్‌ను ఈ సందర్భంగా అభినందించారు. జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, మహాత్మ , వీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ గౌతమ్‌రావు, బీజేపీ లీడర్ నాగరాజు, ఆర్.కే.పురం కార్పొరేటర్ రాధ ధీరజ్‌రెడ్డి, ఐఏఎస్, గ్రూప్స్ కోచింగ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా మహా సహస్ర ఘటాభిషేకం

వనస్థలిపురం: వనస్థలిపురం ఫేజ్-1లోని భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్యను పురస్కరించుకుని స్వామి వారికి మహా సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, ఎం.ఎస్.కుమార్, దిలీప్ రాజన్, నరేందర్, పురుషోత్తం, వెంకటేష్, శీనయ్య పాల్గొన్నారు.